జాతీయ వార్తలు
రాష్ట్ర వార్తలు
సంపాదకీయం
మీమాట
వ్యాఖ్యానం
రాజకీయాలు
బిజినెస్
ఛాంపియన్
వసుంధర
సినిమా
కార్టూన్ / ఫొటో
ప్రతిభ
సాహితీ సంపద
అంతర్యామి
గ్రహం అనుగ్రహం
వాతావరణం
ఉద్యోగ అవకాశాలు
ఈనాడు ఎక్స్‌క్లూజివ్స్
సండే స్పెషల్
క్లాసిఫైడ్స్
పెళ్లిపందిరి
విపుల
చతుర
అన్నదాత
తెలుగు క్యాలెండర్
ఈటీవీ ప్రోగ్రాం గైడ్

# బ్రౌన్ సమాధి పునరుద్ధరణకు శ్రీకారం

లండన్ నుంచి న్యూస్‌టుడే ప్రత్యేక ప్రతినిధి:

తెలుగు భాష పునరుత్తేజానికి విశేష కృషి చేసిన సీపీ బ్రౌన్ జ్ఞాపకాలను పదిలపర్చడానికి లండన్ తెలుగు సంఘం(తాల్) సమాయత్తమైంది. కెన్సల్‌గ్రీన్‌లో ఉన్న ఆయన సమాధిని పునర్నిర్మించే కార్యక్రమానికి ఆదివారం శ్రీకారం చుట్టారు. తాల్ ఆధ్వర్యంలో బ్రౌన్ సమాధి వద్ద సంస్మరణ సభ నిర్వహించారు. లండన్‌లో నివసిస్తున్న ప్రముఖ తెలుగు సాహితీవేత్త గూటాల కృష్ణమూర్తి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తాళపత్ర గ్రంథాల్లో నిక్షిప్తమైన ప్రాచీన తెలుగు భాషను, వేమన శతకం వంటి పద్య కావ్యాలను ప్రచురణ రూపంలోకి తేవడంలో బ్రౌన్ ఎనలేని కృషి చేశారన్నారు. తెలుగు భాషకు ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చారని కొనియాడారు. ఆంధ్ర రాష్ట్రంలో మేజిస్ట్రేట్‌గా బాధ్యతలు నిర్వహించిన బ్రౌన్ ఆ రోజుల్లోనే తన తీర్పులను తెలుగులో వెలువరించారని గుర్తు చేశారు. మరో అతిథి యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ.. తెలుగు-ఆంగ్లం నిఘంటువును రూపొందించిన ఘనత బ్రౌన్‌కే దక్కిందని, తెలుగు భాష ఉన్నంత వరకు ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని చెప్పారు. బ్రౌన్ సమాధి పునర్నిర్మాణానికి సన్నద్ధమైన తాల్‌ను అభినందించారు. రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.గోపాలకృష్ణ మాట్లాడుతూ.. బ్రౌన్‌ను ఆదర్శంగా తీసుకొని ప్రవాసాంధ్రులు తెలుగు భాష పరిరక్షణకు కృషి చేయాలని, తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచం నలుమూలలా చాటిచెప్పాలని కోరారు. తాల్ అధ్యక్షుడు దాసోజు రాములు మాట్లాడుతూ.. రెండు నెలల్లో బ్రౌన్ సమాధి పునర్నిర్మాణ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని, నిర్వహణ బాధ్యతనూ తామే స్వీకరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి కె.సూర్య, ఉపాధ్యక్షుడు చదలవాడ మహేశ్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

|| PREVIOUS||NEXT|| BACK || TOP ||

Print This Page

Call Toll Free 1-(877) NYL-ASIA NEW YORK LIFE

స్థిరాస్తి

TeluguMarriages.Com 55K Profiles

DISTRICTS NEWS
ఆదిలాబాద్
అనంతపురం
చిత్తూరు
కడప
తూర్పుగోదావరి
గుంటూరు
హైదరాబాద్
కరీంనగర్
ఖమ్మం
కృష్ణ
కర్నూలు
మహబూబ్‌నగర్
మెదక్
నల్గొండ
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
నిజామాబాద్
ప్రకాశం
రంగారెడ్డి
శ్రీకాకుళం
విజయనగరం
విజయవాడ
విశాఖపట్నం
వరంగల్
పశ్చిమగోదావరి
OTHER STATES

STORIES
మనసున ఉన్నది..!
అసెంబ్లీ మాజీ ఉప సభాపతి సయ్యద్ రహ్మత్ అలీ కన్నుమూత
అరగంట ముందొస్తే చాలు
పద్మాలయాలో శాశ్వత నిర్మాణాలొద్దు: హైకోర్టు